GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595


# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 21-8-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## నందిగామలో 10 డెంగ్యూ కేసులు నమోదు

- నందిగామలో విజృంభిస్తున్న డెంగ్యూపై అధికారుల అప్రమత్తత
- నందిగామ లో కుంటల ధ్వంసంపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం
- ఇరిగేషన్ అధికారుల తీరుపై సర్పంచుల ఘాటు విమర్శలు
- బస్సుల కొరతపై ఆర్టీసీ అధికారులను నిలదీసిన సర్పంచులు
- హెపటైటిస్ వ్యాప్తిపై వైద్య శాఖ హెచ్చరిక, జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- 240 సంఘాలకు శ్రీనిధి రుణాలతో మహిళా సంఘాలకు ఊతం
- నిలిచిపోయిన క్యాసారం పాఠశాల పనులపై కఠిన చర్యలు
- అంగన్‌వాడీల్లో ఖాళీ పోస్టులతో సేవలకు ఇబ్బందులు



8లో

## పోలీస్ పనితీరుపై డీఐజీ సమీక్ష..!!

- కొయ్యూరు పీఎస్, మహాదేవపూర్ సీఐ కార్యాలయాలను తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్ డీఐజీ
- విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై దిశానిర్దేశం
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తును మరింత పటిష్టం చేయాలి : డీఐజీ
- డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశం
- పోలీస్ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి అని స్పష్టం



6లో





2లో

# డాక్టర్లు లేరు.. వైద్యం లేదు.. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి దుస్థితి!

**జహీరాబాద్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 20:** జహీరాబాద్ పట్టణానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన ఏరియా ఆస్పత్రి పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందా? పేరు మాత్రం ఏరియా ఆస్పత్రి.. కానీ సరైన వైద్యులు లేక ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఆస్పత్రిపై నమ్మకంతో వచ్చే పేద రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు లేకపోవడం, ఉన్న కొందరు డిప్యూటేషన్‌పై వెళ్లడం, అవసరమైన మందులు, వైద్య సేవల కోసం బయటకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు. ఒకప్పుడు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి వైద్య సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్న ఆస్పత్రిగా పేరు తెచ్చుకుంది. అదే ఆస్పత్రి నేడు సరైన వైద్యులు లేక వెలవెలబోతుండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. “ఆస్పత్రికి పోదామంటే భయం.. వెళ్తే డాక్టర్ ఉంటారో లేదో తెలియదు.. మందులు ఉంటాయో లేదో తెలియదు” అంటూ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికిత్స కోసం చివరకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి రావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం పొందాల్సిన ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల గుమ్మం తొక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, డిప్యూటేషన్‌పై ఉన్న వైద్యులను తిరిగి ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి అంటే పేదల ప్రాణాలకు భరోసా కల్పించే కేంద్రంగా ఉండాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించే కేంద్రంగా మారకూడదని వారు అంటున్నారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం, వైద్య శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ ప్రజలు కోరుతున్నారు.

## కల్తీ మసాలాలు పట్టివేత





రామంతాపూర్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో కల్తీ మసాలా తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు చేశాయి. పక్కా సమాచారంతో మేడిపల్లి శ్రీనివాసనగర్ కాలనీలోని సాయి తిరుమల ఎంటర్‌ప్రైజెస్‌లో గురువారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. అపరిశుభ్ర వాతావరణంలో పసుపు, కారం, ధనియాల పొడి, గరం మసాలా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. కారం పొడిలో ఏకంగా 30 శాతం చెక్కపొడి కలిపినట్లు.. స్వదేశీ స్వస్తిక్ బ్రాండ్ పేరుతో డూప్లికేట్ ప్యాకింగ్, లేబులింగ్ చేసినట్లు నిర్ధారించారు. ఒరిజినల్ బ్రాండ్‌ను పోలిన ప్యాకెట్లలో కల్తీ కారంపొడి విక్రయానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు. మొత్తం 10,890 కిలోల కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి గారు ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి , ఆంధ్రప్రదేశ్ విజయవాడ సిటీ కాంగ్రెస్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ మద్దెపురం పరుశరామ్ యాదవ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొంపల్లి వెంకటరెడ్డి , చీమల వీరేశం ,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ , పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య , గ్రామ శాఖ సెక్రెటరీ తాటికొండ సత్యనారాయణ, వార్డు సభ్యులు వరికుప్పల సంగీత సుధాకర్, చిరగోని శ్రీశైలం, దేశబోయిన మంజుల మల్లేష్, నాయకులు అంశాల శ్రవణ్ కుమార్, ముదుపు యాదిరెడ్డి, ఉమ్మెంతల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీ భూమిపై స్పష్టత

- కల్యాణ మండపం నిర్మాణానికే ఎకరం 12 గుంటలు: గుత్తా సుఖేందర్ రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం , చెరుపల్లి సీతారాములు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని టీటీడీ భూమిపై స్పష్టత వచ్చింది. కల్యాణ మండపం నిర్మాణం కోసం ఎకరం 12 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.ఎకరం 12 గుంటల భూమి కల్యాణ మండపం నిర్మాణానికే కేటాయింపు భువనగిరి రోడ్డు సరిహద్దుగా భూమిని యధాతథంగా గుర్తించాలి తహసీల్దార్, రెవెన్యూ సర్వేయర్, మున్సిపల్ కమిషనర్ సంయుక్తంగా సర్వే నిర్వహించాలి. భూమిని వెంటనే సర్వే చేసి కబ్జాలకు గురికాకుండా అధికారులు తమ అధీనంలోకి తీసుకోవాలి. అనంతరం భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ లక్ష్మి సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగొని ఆంజనేయులు ,జిట్ట నాగేష్, ఏనుగు అంజిరెడ్డి, పందిరి శ్రీనివాస్, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, చిట్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు ఎద్దులపూరి కృష్ణ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నంబర్స్ , మాజీ వైస్ చైర్మన్ కూరెల లింగస్వామి , బొబ్బలి శివ శంకర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ కుమారుడి అరెస్టు.. నిర్లక్ష్యంగా డ్రైవింగ్.. మహిళ మృతి

మాదాపూర్, ఆగస్టు 20 : అతివేగంగా.. నిర్లక్ష్యంగా కారు నడిపి.. ఒకరి మృతికి కారణమైన జనసేన నేత కుమారుడిని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 13న మాదాపూర్ ఇనార్బిట్ మాల్ వద్ద లైఫ్‌స్టైల్ స్టోర్ ఉద్యోగిని భారతి ముఖి (26) సహోద్యోగి పూజా అశోక్‌తో కలిసి ఐటీసీ కోహినూర్ సమీపంలో ఉన్న ఓ హోటల్‌లో భోజనం చేసేందుకు వచ్చారు. అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు దాటుతుండగా నిర్లక్ష్యంతో అతి వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో భారతి ముఖికి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందింది. బాధితురాలి మేనేజర్ పంజాల అశ్విన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ఏపీకి చెందిన ఎంపీ, జనసేన పార్టీ నాయకుడి కుమారుడు లింగమనేని సంజు అని తేలింది. దీంతో పోలీసులు అతడిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింది కేసు నమోదు చేశారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి

**పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో ముచ్చట.. మౌలిక వసతులపై సమీక్ష**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ భూపాలపల్లి పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో చదువుకుంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, వారి చదువు, పోటీ పరీక్షల సన్నద్ధతకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించిన కలెక్టర్.. విద్యార్థులకు అవసరమైన పుస్తకాల లభ్యత, డిజిటల్ వనరులు, అధ్యయనానికి అవసరమైన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. విద్యార్థులకు మరింత మెరుగైన వాతావరణం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం గ్రంథాలయ భవనం ముందు మొక్కలు నాటే కార్యక్రమంపై కూడా అధికారులతో చర్చించారు. గ్రంథాలయ పరిసరాలను ఆహ్లాదకరంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

**మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి ఆగస్టు 20 క్రైమ్ మిర్రర్:** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపించిన గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో సమాచార, సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టడమే కాకుండా, 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో యువతకు కీలక భాగస్వామ్యం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా స్థానిక సంస్థలను బలోపేతం చేసి అధికార వికేంద్రీకరణకు కృషి చేశారని గుర్తుచేశారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,వార్డు కౌన్సిలర్లు, జములమ్మ, పర్వీన్ షకీల్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రామ్ రెడ్డి కొంతం దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశ్ సాగర్, సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, సత్యనారాయణ, భాను ప్రకాష్ రెడ్డి, రాములు యాదవ్, రవీందర్ నాయుడు, లక్ష్మణ్ నాయుడు, రాధాకృష్ణ, యుగంధర్ రెడ్డి, గుమ్మడం సుధాకర్, వినయ్ కుమార్, పెద్ద రాముడు తదితరులు పాల్గొన్నారు.



# సదానందానికి ఎమ్మార్పీఎస్ మండల పగ్గాలు..!!

- ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల నూతన కమిటీ ఎన్నిక - అధ్యక్షుడిగా చింతకుంట్ల సదానందం.. అధికార ప్రతినిధిగా మంథని రవితేజ

- నూతన కమిటీకి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ అభినందనలు - సామాజిక ఉద్యమమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం : మాజీ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాజీ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కమిటీకి మండల అధ్యక్షుడిగా చింతకుంట్ల సదానందం, ఉపాధ్యక్షుడిగా శనిగరం గణపతి, ప్రధాన కార్యదర్శిగా లింగాల నిఖిల్, కార్యదర్శిగా తుడిచెర్ల విజయ్, ప్రచార కార్యదర్శిగా చింతకుంట సాయి, కోశాధికారిగా కొలుగూరి శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా మంథని రవితేజలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమంలో కీలక నిర్ణయాలు తీసుకోబోతుందని, మందకృష్ణ మాదిగ ఇచ్చే ప్రతి పిలుపుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి సామాజిక ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఆత్మూరి సారయ్య, మండల అధికార ప్రతినిధి కాల్వ రాజసమయ్యతో పాటు సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య, నల్లబుగ సమ్మయ్య, తుడిచెర్ల దుర్గయ్య, లింగాల సమ్మయ్య, ఆయిల సమ్మయ్య, మోతే సాంబయ్య, మోతే సమ్మయ్య, లేతకారి రాజబాబు, కొయ్యల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేయాలి

**ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి**

**జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రను, మహాధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ కొండమడుగు నర్సింహ్మ పిలుపు**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:**బస్వాపురం ప్రాజెక్టు పూర్తిస్థాయి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వము తక్షణం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి విడుదల చేసి పూర్తిచేయాలని, ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటిని విడుదల చేసి వర్షాభావ పరిస్థితులలో ఎండిపోతున్న వరి పోలాలకు నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం సీపీఎం గ్రామ శాఖ సమావేశం కొండ హైమావతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా నర్సింహ హాజరై మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా బీడుబడ్డ భూములను సాగులోకి తేవాలన్నా, వ్యవసాయ మీద ఆధారపడ్డ రైతులకు, వ్యవసాయ కూలీలకు, వృత్తిదారులకు ఉపాధి కల్పించాలన్న నీళ్లు చాలా అవసరమని తెలిపారు. ప్రజల స్థితిగతులు మార్పులు రావాలన్న, ఆర్థికంగా బలపడాలన్న, విద్యా, వైద్యపరంగా ముందుకు పోవాలన్నా ఉపాధి కీలకమని తెలిపారు. ప్రభుత్వాలు ఇప్పుడు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల వల్ల అందరికీ ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు లేనందున కనీసం నీటి వసతన్న కల్పిస్తే వ్యవసాయం అభివృద్ధి చెందితే నిరుద్యోగ సమస్య కూడా కొంతమేరకు పరిష్కారమయ్యే అవకాశం ఉందని అందుకు పాలకులు చిత్తశుద్ధితో యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులను, కాలువలను పూర్తి చేయడానికి తక్షణం నిధులు కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. పెండింగులో ఉన్న ప్రాజెక్టులకు, కాలువలకు నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదులోని ఇంద్రపార్క్ ధర్నా చౌకు వరకు పాదయాత్ర మరియు 31న నిర్వహిస్తున్న మహాధర్నాలో ప్రజలు, రైతులు వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, సభ్యులు కొండ లక్ష్మయ్య, కాసారపు మల్లయ్య, కూకుట్ల చొక్కామారి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ సన్నద్ధతకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్‌కర్నూల్):** సెప్టెంబర్‌లో నిర్వహించనున్న 2026 ఇన్ సర్వీస్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ కు హాజరయ్యే ఉపాధ్యాయులకు పరీక్షా సన్నద్ధత కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని పీఆర్‌టీయూ తెలంగాణ నాగర్‌కర్నూల్ జిల్లా నాయకులు కోరారు. జిల్లాలోని పలువురు ఎస్‌జీటీలు, లాంగ్వేజ్ పండిట్లు, స్కూల్ అసిస్టెంట్లు, వివిధ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు ఇన్ సర్వీస్ టెట్ పరీక్షకు హాజరుకానున్నారని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయి రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు సమరసింహారెడ్డి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతిరోజూ పాఠశాలల్లో తమ బోధనా విధులను నిర్వర్తించడంతో పాటు టెట్ పరీక్షకు సిద్ధం కావాల్సి వస్తోందన్నారు. ఈ సమయాన్ని



ఉపాధ్యాయులు పరీక్షా సన్నద్ధతకు వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఇప్పటికే పాఠశాలల్లో తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నందున, వారి వృత్తి అభివృద్ధికి ఉపయోగపడే టెట్ పరీక్ష విషయంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల భవిష్యత్ వృత్తి పురోగతి, టెట్ పరీక్ష ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా నాయకులు కోరారు. ఉపాధ్యాయులకు రోజుకు రెండు గంటల ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తే వారు ఒత్తిడి లేకుండా పరీక్ష కు మెరుగ్గా సిద్ధమై, మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీపై న్యూ డెమోక్రసీ (వైకె) రొచ్చుగుంట విద్వేష ప్రచారాన్ని ఆపాలి

**ఏ విచారణకైనా మేం సిద్ధం**

**మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ కే రంగయ్య**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీపై న్యూ డెమోక్రసీ వైకె రొచ్చుగుంట విద్వేష ప్రచారాన్ని ఆపాలని ఏ విచారణకైనా మేము సిద్ధమని మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ కే రంగయ్య కే రమడిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఏఐయుకేఎస్ ఆలిండియా కన్వీనర్ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆత్మహత్య అర్ధాంతర మరణం మా పార్టీని విప్లవ ప్రజాస్వామిక శ్రేణులను కుటుంబం బంధుమిత్రులకు తీవ్రంగా కలచివేసిందని జరగరానిది జరిగిపోయిందని ఇది మొత్తం కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజాస్వామికోద్యమానికి తీవ్ర నష్టమని భావించామని దీనిపై మా పార్టీ సమీక్షించుకున్నదనీ ఇంటా బయటా పార్టీలో తను ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించుకోవడంలో సావధానంగా సంయమనంగా సమన్వయంతో నిర్మాణ పద్ధతులలో వ్యవహరించక వ్యక్తిగత సున్నితత్వంతో ఆలోచించి ఆ రోజు ఇంట్లో జరిగిన చిన్న సమస్యకో చర్చకో ఉద్రేకపడి ఆ నిర్ణయం తీసుకున్నాడన్నారు . ఇది మా పార్టీకి రాజకీయంగా నైతికంగా నిర్మాణపరంగా చాలా నష్టం తెచ్చిందన్నారు . ఏ పార్టీయైనా తప్పనిసరిగా దీనిని సమీక్షించుకుంటుందన్నారు పార్టీలో తన సమస్యలను పార్టీ కమిటీలు చర్చించి తీసుకున్న నిర్ణయాలన్ని ఏ ఒక్కరో తీసుకున్నవి కావన్నారు కమిటీలు చర్చించి తీసుకున్నవన్నారు. ఆయన పనికి సంబంధించి నిర్మాణ బాధ్యతలకు సంబంధించిన విషయాలు పార్టీ కమిటీలు చర్చించి తీసుకున్న నిర్ణయాలేననీ ఏ ఒక్కరో ఆదేశిస్తే, నిర్ణయిస్తే జరిగినవి కావన్నారు ఏ పార్టీలో అలా జరగవనీ జరిగితే అది కమ్యూనిస్టు పార్టీ కాదన్నారు. తాను చాలా సంవత్సరాలుగా కుటుంబ సమస్యలు అలానే తనను ఎన్.డి. సి.సి. నాయకత్వశీ మధు తదితరులు ఇల్లెందు ఏరియాలోకి అడుగు పెట్టనివ్వని పరిస్థితులు చంద్రశేఖర్ను చాలా మానసిక సంఘర్షణకు గురి చేశాయన్నారు. 2013 నుంచే ఈ సమస్యలు వుండి 2015 తరువాత మరింత పెరిగాయన్నారు దీనితో తన ప్రధాన బాధ్యత పని మీద కేంద్రీకరించ లేకపోయాడన్నారు . సహజంగానే పార్టీలో దీనిపై కొంత చర్చ వుంటుందన్నారు. తన ఇంట్లో తన కోడలు కొడుకు ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం వృత్తిపరంగా వ్యక్తిగత ప్రవర్తనపరంగా కుమారుడిపై అనేక ఆరోపణలు ప్రచారాలు రావడం ఆయనను ఎంతో కలచివేసిందన్నారు ఈ క్రమంలో తన పనికి తగిన విధంగా బాధ్యతలు వచ్చేసరికి తను దీనిని అసంతృప్తిగా తరచూ చాలా మందితో బాధ్యతల విషయమో ఉన్నత స్థాయినుంచి కింది దాకా వున్న కమిటీలలో ఆయన ఎప్పుడూ ఎజెండా పెట్టి చర్చించలేదన్నారు ఆయనను అగౌరవంగా చూసిందీ ఏమీలేదనీ తాను ఎదుర్కొన్న పరిస్థితి నుంచి తానే న్యూనతాభావానికి గురయి మరింత క్రియాశీలతను కోల్పోతూ కొందరికి చెప్పుకోవడం అదీ చిన్న చిన్న విషయాలను తప్పుగా ఆపాదించుకుని వ్యక్తిగతంగా మాట్లాడటం చేశాడన్నారు. తన మరణంపై వున్న చర్చను, తన కుటుంబం తమను తాము సమర్ధించుకునే ధోరణితో అవాస్తవాలతో దుష్ప్రచారానికి పూను కుందన్నారు దీని మీద పార్టీ సంయమనంతో చంద్రశేఖర్ గౌరవాన్ని, వారి మొత్తం కుటుంబ గౌరవాన్ని కాపాడటానికి పరిమిత పరిధులలో జవాబులను ఇచ్చిందన్నారు . అనేక విషయాలలో పార్టీ కుటుంబ ప్రతిష్టను బజారున పెట్టుకోవద్దని తప్పుడు ప్రచారాలను కూడా లెక్క చేయకుండా పార్టీ నేటికీ ఓపికగా వున్నదన్నారు ఇంకా అలా వుండాలనే కోరుకుంటున్నదన్నారు. వారి అగ్రనాయకత్వం వేములపల్లి వెంకట్రామయ్య, పి . ప్రసాద్, సాధినేని వెంకటేశ్వర రావు, మధు, ఝాన్సీ, గోవర్ధన్, గౌని ఐలయ్య, బండారి ఐలయ్య, తదితరులు పెద్ద సంఖ్యలో నాయకత్వ బృదం అంతా దిగి కొందరు మా వ్యతిరేకులను కూడా కలుపుకుని మా మీద నాటకాల రాయుళ్ళను మించి పోయే విధంగా రెచ్చగొడుతూ మాట్లాడారన్నారు మా నాయకత్వాన్ని నైతికంగా దెబ్బతీయటానికి పూనుకున్నారన్నారు . ఆత్మహత్య నుంచి ఆరంభించి అది హత్యగా రెండు సం.ల తరువాత చిత్రించి సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారన్నారు. కొన్ని కల్పనలతో వీడియో ప్రదర్శించి కన్నీళ్ళతోనాటకాన్ని రక్తి కట్టించి విప్లవ ప్రజాస్వామిక శ్రేణులను మభ్యపరచి, మా పార్టీని సైద్ధాంతికంగా రాజకీయంగా ఎదుర్కోలేక ఈ విధమైన అభాండాలతో దెబ్బతీయాలని పథకం ప్రకారం వ్యవహరించారు. వారు ప్రదర్శించిన వీడియో చనిపోయిన రోజు రైలు పట్టాల మీద వుండి మాట్లాడినట్లుగా చిత్రించారు. రైలు కూతలు అతికించి కొన్ని మాటలు కత్తిరింపులు చేసి స్క్రిప్ట్ ప్రదర్శించారన్నారు . ఇది మాట్లాడింది చనిపోవడానికి 4, 5 నెలల ముందు మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు వి. ప్రభాకర్ తో మాట్లాడిన విషయం ఇదన్నారు అది వ్యక్తిగత అసంతృప్తి అందులో చంద్రశేఖర్ వి. ప్రభాకర్తో మాట్లాడిన విషయాలు కమిటీల పరిధిలో మాట్లాడుకోవలసిన చర్చించుకోవలసిన విషయాలనీ అలానే తన స్థాయి కామ్రేడ్తో మాట్లాడితే సరిపోతుందనీ,కానీ,వేరే పార్టీ నాయకుడైన పి.పి. గారితో మాట్లాడటం నిర్మాణ విరుద్ధం కాదా? అంత సీరియస్ పరిస్థితి వుంటే పి.పి. గారు పార్టీతోనైనా, ఆ కుటుంబంతోనైనా చర్చించాలి కదా? అట్లా చర్చించాల్సిన రాజకీయ, సామాన్య, నైతిక బాధ్యత పి.పి. గారికి లేదానీ ప్రశ్నించారు ? అలా చేయకుండా కొత్త స్క్రిప్ట్ తో కన్నీళ్ళు పెట్టి కొందరిని మభ్యపుచ్చడం ఎందుకన్నారు ? ఏ కమ్యూనిస్టు పార్టీలోనైనా పీఠాదిపతులుంటారా? ఇది వ్యక్తిగత ద్వేషం అక్కసుతో కూడిన ప్రేలాపనలు తప్ప ఇంకొకటి కాదు కదాని అన్నారు . సిద్ధాంత రాజకీయ నిర్మాణ రీత్యా ఏకీభావం వుండి ప్రజాపంథా ఏర్పాటులో కీలకంగా వున్న చంద్రశేఖర్ మరణానికి సంబంధించి సవ్యాపసవ్యతలు నిజానిజాలు పరిశీలించకుండా హత్య అనే దాకా దాడి చేసే పద్ధతి ఏ కమ్యూనిస్టు చేయకూడని కనీస నైతిక విలువలు కూడా పాటించని ధోరణి అని గుర్తు చేస్తున్నామన్నారు .చంద్రశేఖర్ మరణంపై మా పార్టీ స్వతంత్ర ప్రజాస్వామిక శక్తులతోనైనా లేదా రెండు పార్టీల బృందంతోనైనా విచారణకు సిద్ధమని భావిస్తున్నాము. వారి ఉమ్మడి కుటుంబంలోని వివాదాలు, ఆస్తుల సమస్యలపై పార్టీ నాయకులు ఎలా డీల్ చేశారో కూడా సాక్ష్యాధారాలతో వున్నాయన్నారు మేము వివరణ ఇవ్వలేదంటూ పదేపదే రెచ్చగొట్టడం, వారు పూసుకున్న రొంపిని అందరికీ అంటించి కమ్యూనిస్టు ఉద్యమాలపైనే వ్యతిరేకత వచ్చేలా చేయడం తప్ప మరొకటి కాదన్నారు .బీజేపీ, ఆర్ఎస్ఎస్ఈ ఫాసిజం దేశంలో కనీస ప్రజాస్వామిక హక్కులను హరిస్తున్నదన్నారు మాట్లాడే వారిని ప్రశ్నించే వారిని లేకుండా చేస్తున్నదన్నారు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులనే కాలరాస్తున్నదన్నారు ఇలాంటి సమయంలో కమ్యూనిస్టులు ప్రజాస్వామికవాదులు లౌకికవాదులు, మేధావులు, ప్రజలు అందరూ కలసి ఐక్యంగా పనిచేయడం ఎంతో అవసరమైన కర్తవ్యమన్నారు . జంతర్ మంతర్ ఉద్యమం రైతు ఉద్యమం కార్మిక ఉద్యమం నేడు ఒక ప్రజాస్వామిక స్ఫూర్తిని కలిగించాయన్నారు . కమ్యూనిస్టు ఉద్యమం రక్షణ స్థితిలో వున్న నేటి కాలంలో ఇలాంటి శవరాజకీయాలు, కుటిల రాజకీయాలు, విధ్వంసకర, విద్వేష రాజకీయాలు, ఎత్తుగడలూ, పన్నాగాలూ సరైనవి కావన్నారు . కలసి పని చేయాల్సిన వారితో విధ్వంసం చేసే కుట్రలను సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మానుకుని వారి కుటుంబ గౌరవాన్ని బజారున పెట్టి రచ్చకీడ్చే వైఖరిని విడనాడాలని కోరుతున్నామన్నారు. ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వి. ప్రభాకర్, గుమ్మడి నర్సయ్య, చంద్ర అరుణ, సి.వై. పుల్లయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, జి, రామయ్య, సి హెచ్ శిరోమణి, టీ ఝాన్సీ, పి శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సభ్యులపై

**రాజకీయ పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం అప్రజాస్వామికం:**

**ఇ.ఎల్.వి. భాస్కర్.**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:-** సామాజిక బాధ్యతతో ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న సభ్యులపై రాజకీయ పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడాన్ని ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ తీవ్రంగా ఖండించారు. అన్ని రాజకీయ పార్టీలను,ప్రజా సంఘాలను కలుపుకొని కేవలం ప్రజల సంక్షేమం, సేవే లక్ష్యంగా ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.సమాజంలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం, పేదలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న సభ్యులపై రాజకీయ కారణాలతో చర్యలు తీసుకోవడం అత్యంత విచారకరమని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. సేవా దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో, సేవ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం సంబంధిత వ్యక్తుల సంకుచిత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజా సేవే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాజకీయ వేధింపులు, పార్టీ నిర్ణయాలు లేదా ఎలాంటి ఒత్తిళ్లు ఎదురైనా సమాజ శ్రేయస్సు కోసం ఫౌండేషన్ బాటలో నడిచే సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఇ.ఎల్.వి. భాస్కర్ స్పష్టం చేశారు. “యువతను అణచివేయాలని చూస్తే ఎంతటి వారైనా సహించేది లేదు. యువతలో సేవా స్ఫూర్తిని అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యం కాదు. రానున్న రోజుల్లో యువతే ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన సమాధానం చెబుతుంది” అని ఆయన అన్నారు. రాజకీయాలకు అతీతంగా తమ సేవా ప్రయాణాన్ని మరింత విస్తృతంగా, నిరంతరాయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా ఇ.ఎల్.వి. భాస్కర్ తెలిపారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి.. క్రీడలకు జై కొట్టండి!

**2కే రన్‌కు ఎమ్మెల్యేకు ఆహ్వానం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మాదకద్రవ్యాల నిర్మూలన, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా యువత, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న “1ర్ 2ఖ =ఖచీ – – ూూౌ చీూ ుూ ఙ=ఖ+ూ” కార్యక్రమానికి సంబంధించిన వివరాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా 2కే రన్ ఉద్దేశ్యం, కార్యక్రమ నిర్వహణ, యువత, విద్యార్థుల భాగస్వామ్యం, నగదు బహుమతులు తదితర అంశాలను ఎమ్మెల్యేకు నిర్వాహకులు వివరించారు. “మత్తు వాడితే కలలు కూలిపోతాయి.. బాలికలకు ప్రత్యేక విభాగంతో పాటు 14 సంవత్సరాల పైబడిన వారికి ఓపెన్ కేటగిరీలో పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్‌తో పాటు బంగారు పతకం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా సేవని ఓర్వలేక పార్టీ పదవుల తొలగింపు

**బండమీద కిరణ్ పుట్టపాక ఉపసర్పంచ్**

**వార్డు మెంబర్ గెలవని వ్యక్తులు మాపై చర్యలు తీసుకోవడం సిగ్గుచేటు - గుండె మల్లేష్ యాదవ్ బిజెపి నాయకులు**

**సంస్థాన్ బిజెపిలో కుట్రలు ఇంకెన్నాళ్లు, యువకులకు స్థానం లేదా! - :ఎలిజాల శ్రీను గుజ్జ ఉపసర్పంచ్**

**పార్టీలో ప్రజాప్రతినిధులు ఉంటే ఓర్వలేని నియంతృత్వం సంస్థాన్ బిజెపి మండల శాఖది**

**కేంద్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంటే సంస్థాన్ లో బీసీ నాయకుల పదవులు తొలగించడం సుర్వీ రాజు దోనూరు వీరారెడ్డిల నియంతృత్వానికి నిదర్శనం**

**సంస్థాన్ నారాయణపురం,క్రైమ్ మిర్రర్:** సంస్థాన్ నారాయణపురం మండలంలోని గ్రామాలలో చేస్తున్న ప్రజాసేవని ఓర్వలేక మాపై బండమీది కిరణ్, ఎలిజాల శ్రీను, గుండె మల్లేష్ లపై బిజెపి మండల అధ్యక్షుడు సుర్విరాజు మాపై కుట్రపూరితంగా కక్షపూరితంగా నియంతృత్వంతో మాపై క్రమశిక్షణ పేరుతో మాతో మాట్లాడకుండా నోటీసులు ఇవ్వకుండా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నీచమైన నిర్ణయం తీసుకున్న సుర్విరాజు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము, పార్టీ నాయకుడికి ఉండాల్సింది సేవాగుణం అలాంటి వ్యక్తిత్వం తోనే గ్రామాలలో ప్రజాసేవ చేస్తున్న మమ్మల్ని క్రమశిక్షణ పేరుతో చర్యలు తీసుకొని మా పదవులను తొలగించడం సుర్వి రాజు దోనూరు వీరారెడ్డి నియంతృత్వ నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటు.

**గ్రామాలలో వైద్యపరమైన, విద్యాపరంగా, ఉపాధి రంగంలో సేవలు అందించడం మేము చేసిన తప్పు!**

దశాబ్దాలుగా నిజాయితీగా పార్టీ కోసం పని చేస్తున్న మాపై క్రమశిక్షణ పేరుతో మాపై అణచివేత ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నాము, గత పార్లమెంట్ ఎన్నికలలో ఇదే అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయి బిసి బిడ్డను ఓడగొట్టిన సుర్విరాజుని మళ్లీ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించి పార్టీని బస్తు పట్టించిన ధోనూరు వీరారెడ్డిని సుర్విరాజుని తక్షణమే బిజెపి పార్టీ పదవుల నుండి సస్పెండ్ చేసి బిజెపి పార్టీని కాపాడాలని జిల్లా అధిష్టానాన్ని కోరుతున్నాము. దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న సూరపల్లి శివాజీని పార్టీ కార్యక్రమాలకు దూరం చేయడం వీరి నియంతృత్వానికి నిదర్శనం, ఇలా ఎందరో సీనియర్ నాయకులని అణచివేతకు గురి చేసి వీళ్లకు నచ్చిన నాయకులని, వీళ్లు చెప్పినట్టు వినే వాళ్ళని తయారు చేసుకోవడంతో నారాయణపురంలో అద్వాన పరిస్థితికి దిగజారింది, పార్టీ సిద్ధాంతానికి విరుద్ధంగా వీళ్ళ నియంతృత్వంలో కనుమరుగైన నాయకులు కార్యకర్తలు ఎంతోమంది, వార్డు మెంబర్ గెలవని దోనూరు వీరారెడ్డి ఎంపీటీసీ ఎన్నికలలో నాలుగు పార్టీలతో పొత్తు పెట్టుకుని నాలుగు స్థానంలో ఉన్న వ్యక్తి ఈరోజు పై పార్టీ క్రమశిక్షణ చర్యలు అంటూ పేపర్ ప్రకటన ఇవ్వడం దిగజారుడుతనానికి నిదర్శనం. జిల్లా నాయకత్వం పరిశీలించి సుర్వీ రాజుని దోనూరు వీరారెడ్డిని వెంటనే పదవి బాధ్యతల నుండి తొలగించాలని కోరుతున్నాము.

# గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**సశీస్థాన్ నారాయణపురం, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అల్లందేవిచెర్వు గ్రామ సంఘం అధ్యక్షుడు జనిగల నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు, సంఘం భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జనిగల యాదయ్య, మండల అధ్యక్షులు బాత్క శేఖర్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు జనిగల నరసింహ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ఇప్పటివరకు సంఘం అనేక కార్యక్రమాలు చేపట్టి పెంపకందారుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు. ఇకపై కూడా సంఘాన్ని మరింత బలోపేతం చేసి, పెంపకందారుల హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గొర్రెలు, మేకల పెంపకందారుల వయస్సు 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గొర్రెలు, మేకల పెంపకందారుల కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న షెడ్లను పెట్టుబడిదారులు, భూస్వాములకు కాకుండా అర్హత కలిగిన అసలైన గొర్రెలు, మేకల పెంపకందారులకు అందించాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి అర్హులైన పెంపకందారులను



గుర్తించి షెడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులు, కుంటలు, బంజరు భూములను కొంతమంది అక్రమంగా కబ్జా చేస్తున్నారని, వాటిని అధికారులు గుర్తించి కబ్జాల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. ఆ భూముల్లో కొంత భాగాన్ని గొర్రెలు, మేకలు మేపుకునేందుకు పెంపకందారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. త్వరలో నిర్వహించనున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద సంఖ్యలో పెంపకందారులు హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు జంగయ్య, మల్లమ్మ, యాదమ్మ, శేఖర్, అంజయ్య, తేజ, చందు, రాజు, విష్ణు, నర్సింహ, సుధీర్, లింగాస్వామి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# 22 నుంచి ఇండ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

- జర్నలిస్టు అమరుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం సుబ్లేడు నుంచి ప్రారంభం
- తొలిరోజు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో పర్యటన
- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో సాగనున్న యాత్ర
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్
- అన్ని మండలాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలుద
- ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వాలకు ఈ యాత్ర వ్యతిరేకం కాదు
- విలేకరుల సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్– హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని విగ్రహం వద్ద నుంచి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి కానీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కేవలం జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలు, ఆర్థిక ఇబ్బందుల నడుమ అద్దెలు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఆ హామీని గుర్తుచేయడం కోసమే ఈ పాదయాత్ర అని, ఇదీ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను రాజకీయం చేయాలని కొందరు చూస్తుండటంపై మండిపడ్డారు. యూనియన్ లు, రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పాదయాత్రకు పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. జర్నలిస్టులు కూడా యూనియన్ లకు అతీతంగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. ఓవైపు వృత్తి ధర్మం నెరవేరుస్తూనే మరోవైపు ఈ పాదయాత్ర సాగించాల్సి ఉంటుంది కాబట్టి పరిస్థితులను బట్టి విరామం ఇస్తూ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. తొలిరోజు పాదయాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ఈ యాత్రను ప్రారంభించి నేరుగా మండల కేంద్రానికి చేరుకుంటుందని, అక్కడి నుంచి కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, ఆయా ప్రాంతాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. మండల కేంద్రాల్లోని సెంటర్లలో జర్నలిస్టు మిత్రులతో సభలు నిర్వహిస్తామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను సానుకూలంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుబాటి మాధవరావు, స్టేట్ ఈసీ మెంబర్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్టు నాగేందర్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ చేయూత

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం కోరింతకుంట తండా ప్రభుత్వ పాఠశాలలో ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు టేబుల్స్, కుర్చీలు, గ్రీన్ బోర్డు తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు ఉన్నతి ఫౌండేషన్ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు, గ్రీన్ బోర్డు తదితర సామగ్రిని అందించినందుకు గ్రామ సర్పంచ్ మూడవత్ రవీందర్, వార్డు సభ్యులు బాలునాయక్, పంచాయతీ సెక్రటరీ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి విద్యాభివృద్ధికి సహకరిస్తున్న ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ బండి రఘుపతి, ఫౌండేషన్ సభ్యులు వంకురి శ్రీరామ్, ఇంజమూరి యాదగిరి, రమేష్ నాయక్, గ్రామ ప్రజలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పనితీరుపై డీఐజీ సమీక్ష..!!

**కొయ్యూరు పీఎస్, మహాదేవపూర్ సీఐ కార్యాలయాలను తనిఖీ చేసిన కాళేశ్వరం జోన్ డీఐజీ**

**విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై దిశానిర్దేశం**

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తును మరింత పటిష్టం చేయాలి : డీఐజీ**

**డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశం**

**పోలీస్ సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి అని స్పష్టం**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్ గురువారం భూపాలపల్లి జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్, మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ డీఐజీకి ఘన స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్ అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఐజీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజలకు కనిపించే విధంగా పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, సమాజ భాగస్వామ్య పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని



ఆదేశించారు. ముఖ్యంగా సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ నేరాల దర్యాప్తు, సామాజిక మాధ్యమాల పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా పోలీసు సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొయ్యూరు పోలీస్ స్టేషన్, మహాదేవపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఐజీ అంబర్ కిశోర్ ఝా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునరావు, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని యస్ ఫ్ ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ ఈరోజు ఖమ్మం రూరల్ లోని పొన్నేకల్లు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్నాలో జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కళాశాలలో ధర్నాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వాటి బాధ్యతలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబించడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. జీ.వో.ఎం.ఎస్.నెం: 97/ 2026 లో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ జాతీయ విద్యావిధానం లో భాగంగా ఏర్పాటు చేశారు. ఆనంద్ మహేంద్ర ను చైర్మన్ గా ఉన్న (పిపిపి)లో భాగంగా నడుస్తున్న యూనివర్శిటిలో విలీనంచేస్తే ప్రభుత్వ విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంటుంది. సాంకేతిక విద్య ప్రైవేటు పరం అయ్యే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా వీటిని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ లో వీలీనం చేసే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయడం లేదని, తక్షణమే ప్రభుత్వం తమకు వీలీనం చేసే ఉద్దేశ్యం లేదని ప్రకటన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. అని అన్నారు. అలాగే ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణకు అప్పగించే చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరారు . రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యకు " స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్" కీలకమైన సంస్థ అని, దాని పాత్రను కొనసాగిస్తూ మరింత బలోపేతం చేయాలని యస్ ఫ్ ఐ కోరుతుంది. ప్రభుత్వం శక్తి పాలసీ తీసుకుని వస్తే విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్ళాడానికి అవకాశం లేక అలాగే వారి అకడమిక్స్ ఏవరు నిర్ణయించాలో అర్థం కానీ పరిస్థితి ఉంటుందని, ఎస్బీటిఈటీని కోనసాగించి, దాని పరిధిలోని పాలిటెక్నిక్ విద్యను కోనసాగించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది అని తెలిపారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, భవనాలు, బోధనా సిబ్బంది తదితర అవసరాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కల్పించాలని యస్ ఫ్ ఐ డిమాండ్ విద్యార్థులకే కాకుండా అదేవిధంగా ఇది అధ్యాపకులకు కూడా ప్రమాదంగా మారిందని తెలిపారు. పాలిటెక్నిక్ అధ్యాపకులు, సిబ్బందికి ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని, విద్యార్థుల ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలని యస్ ఫ్ ఐ కోరింది. ఎస్.సి, యస్. టి, బి.సి మైనారిటీ, విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ప్రతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నాణ్యమైన అధ్యాపకులు, ల్యాబ్‌లు, వర్క్‌షాప్‌లు, హాస్టళ్లు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక కరిక్యులమ్‌తో పాటు ఉన్నత విద్యకు వెళ్లేందుకు సరైన అకాడమీక్ స్టాండర్స్ మరియు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలని యస్ ఫ్ ఐ సూచిస్తుంది అన్నారు .పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థి సంఘాలతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యస్ ఫ్ ఐ కోరుతుందని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యను కాపాడుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ప్రైవేటీకరణను అడ్డుకోవాలని, ఎస్బి టెట్ ను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు లేదని బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నట్లు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ఉంది. జాతీయ విద్యావిధానం - 2020లో ఉన్న ప్రతి విధానాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే రేవంత్ రెడ్డి ఈ జీ.వో.నెం 97 వెనక్కి తీసుకుని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంకాయల. రాజు జిల్లా కమిటీ సభ్యులు త్రినాధ్ నాయకులు శ్యామ్, రోహిత్, శ్రీరామ్, సూర్య గోపి, మనోజ్, మౌనిక, నవ్య, భవాని, పూజ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.





## జూలూరు రమేష్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జూలూరు రమేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ కల్వకుర్తి, వనిత క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వాసవి భవన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ సర్వీసెస్ జూలూరు రమేష్ బాబు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ.. ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు, అనారోగ్య సమస్యల సమయంలో ఎంతోమందికి రక్తం అవసరమవుతుందని, సమయానికి రక్తం అందుబాటులో లేకపోతే ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఉంటాయని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కల్మీచర్ల రమేష్ మాట్లాడుతూ.. జూలూరు రమేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో 55 మంది రక్తదానం చేశారని వెల్లడించారు. రక్తదాతలందరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐఈసీ ఆఫీసర్ కల్వ హరికృష్ణ, జోన్ చైర్మన్ బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ గుగ్గిల శంకర్, జూలూరు సత్యం, చిగుళ్లపల్లి శ్రీధర్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వాసా శేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం హరీష్, బాదం సాయి లక్ష్మి, కార్యదర్శి గోవింద్ సంతోష్, గోవిందు మౌనిక, మాచిపెద్ది రవికుమార్, మాచిపెద్ది కల్పనతో పాటు వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రతకు, సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన రాజీవ్ గాంధీ : చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్‌లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి, విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాయకుడు అని,18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ యువతను రాజకీయ మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పంచాయతీ రాజ్ చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ చేపట్టి గ్రామాలకు, స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, ఆయన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ‘భూ భారతి’యే మా ప్రభుత్వానికి రెఫరెండమ్!

**రాబోయే ఎన్నికల్లో మా పనితీరుకు ఇదే ప్రామాణికం : బేతుపల్లి సభలో మంత్రి పొంగులేటి ప్రకటన**

**అక్రమాలకు అడ్డుకట్ట.. ప్రతి అంగుళం భూమి సరిగ్గా కొలిచి టైటిల్స్ ఇస్తాం**

**‘22ఏ’ పేరిట దోచుకున్న ఆస్తులను వదిలిపెట్టేది లేదు.. ‘సిట్’ ద్వారా ముక్కు పిండి వసూలు చేస్తాం**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** “ఈ ప్రజా ప్రభుత్వంలో మేము ప్రవేశపెట్టిన ‘భూ భారతి’ చట్టం అమలే రాబోయే ఎన్నికల్లో మా ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమ్. చట్టం తెచ్చేనాడే ఈ మాట చెప్పాం. ఈ రోజుకీ అదే మాట మీద నిలబడుతున్నాం. ప్రజల తీర్పు దగ్గరకు పోయినప్పుడు మీకు ఫలితాలు ఏంటో గతంలో చూపించాం భవిష్యత్తులోనూ అవే ఫలితాలు పునరావృతం అవుతాయి” అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో భూ రీ సర్వే రైతులతో గురువారం నిర్వహించిన ముఖాముఖి - అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### భూమిపై రైతన్నకు ఉన్నది ఎమోషనల్ బాండింగ్

“భూమి అనేది కేవలం మన్ను కాదు.. అది రైతన్నకు గుండెకాయ లాంటి ఎమోషనల్ బాండ్. గత ప్రభుత్వంలో ధరణి పేరుతో తీవ్ర అవకతవకలు జరిగాయి. సాగులో ఉన్న పేద రైతుకు పాస్ పుస్తకాలు రాకపోగా, సెంట్ భూమి లేని భోగస్ వ్యక్తులకు పదుల ఎకరాల రికార్డులు సృష్టించి బ్యాంకులు, రైతుబంధు సొమ్ము దోచుకున్నారు” అని మంత్రి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టులో సర్వే చేయగా వేలాది ఎకరాల భోగస్ భూములు బయటపడ్డాయని, అందుకే ఇప్పుడు బేతుపల్లితో పాటు రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ రోవర్ టెక్నాలజీతో సర్వే చేపడుతున్నామని వివరించారు.

### - అబాదీ ఆస్తులకు పక్కా సర్వే -- టైటిల్స్ పంపిణీ

ప్రతి జిల్లాలో తొలివిడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి, రాబోయే ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు నివాస ప్రాంతాల (అబాదీ) భూములను కోఆర్డినేట్స్, మ్యాప్‌లతో సహా సర్వే చేస్తామన్నారు. ప్రతి రైతుకూ డిజిటల్ కోఆర్డినేషన్ మ్యాప్‌తో కూడిన పక్కా హక్కుల టైటిల్ డీడ్ ఇస్తామని పేర్కొన్నారు.

### - 22ఏ అక్రమాలపై ‘సిట్’ బాణం

ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “గతంలో చట్టం తెచ్చి 3 ఏళ్లు రూల్స్ చేయలేని వాళ్లు.. ఈ రోజు మూడో నెలలోనే నిబంధనలు తెచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని చూసి కారుకూతలు కూస్తున్నారు. 22ఏ ప్రొహిబిటెడ్ లిస్ట్ పేరుతో అమాయక ప్రజలను కవచంగా పెట్టుకుని, తెరచాటున వేలాది ఎకరాల అక్రమ ఆస్తులను రెగ్యులరైజ్ చేసుకోవాలని పగటి కలలు కంటున్నారు. ఈ ప్రభుత్వంలో మీ పప్పులు ఉడకవు. ప్రజల సొమ్ము తింటే వంటపట్టదు. ఇందుకోసం ఇప్పటికే ‘సిట్’ వేశాం.. ముక్కు పిండి వసూలు చేస్తాం” అని హెచ్చరించారు.

### - రాష్ట్రమంతటా స్వయంగా నేనే వస్తా!...

కరీంనగర్, నిజామాబాద్ సహా ప్రతి జిల్లాకూ రెవెన్యూ మంత్రిగా స్వయంగా వెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, అక్రాస్ ది టేబుల్ సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో గిరిజనుల అభివృద్ధికి వెంటనే ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

**తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లాలో గిరిజనుల సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయడం కోసం నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంతో పాటు ఖమ్మం జిల్లాలోని గిరిజన తండాలు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, గిరిజనులకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని కోరారు. ఐటీడీఏ ఏర్పాటు చేస్తే గిరిజన ప్రాంతాల్లోని సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి నిధులు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు చేసి గిరిజనుల పట్ల తన చిత్తశుద్ధిని ప్రభుత్వం నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 7న ఢిల్లీలో గిరిజనుల మహాధర్నా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 7న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు భూక్యా వీరభద్రం తెలిపారు. అటవీ హక్కుల చట్టాన్ని పరిరక్షించాలని, గిరిజనుల హక్కులను కాలరాసే విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈశాన్య భారతదేశంలో గిరిజనులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హక్కుల ఉల్లంఘనలను అరికట్టాలని కోరారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు, ఏజెన్సీ ప్రాంతాల చట్టాలను బలహీనపరిచే లేదా రద్దు చేసే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 27, 28న గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 4వ మహాసభలు సెప్టెంబర్ 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్‌లో జరుగుతాయని భూక్యా వీరభద్రం తెలిపారు. గిరిజనుల హక్కులు, విద్య, వైద్యం, భూమి, ఉపాధి, ఉద్యోగాలు, అభివృద్ధి తదితర సమస్యలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు, తెలంగాణ గిరిజన సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి మూడ్ గన్యా నాయక్, జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్, గుగులోత్ నాగేశ్వరరావు, గుగులోత్ గబురు నాయక్, లావుడ్యా రామానాయక్, తేజవత్ రాజు నాయక్, బానోత్ వెంకన్న, తేజవత్ కృష్ణ, వీరు, సింహాద్రి, నరేష్, నరేష్, వీరన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నందిగామలో 10 డెంగ్యూ కేసులు నమోదు

**నందిగామలో విజృంభిస్తున్న డెంగ్యూపై అధికారుల అప్రమత్తత**

**నందిగామ లో కుంటల ధ్వంసంపై సర్పంచ్ తీవ్ర ఆగ్రహం**

**ఇరిగేషన్ అధికారుల తీరుపై సర్పంచుల ఘాటు విమర్శలు**

**బస్సుల కొరతపై ఆర్టీసీ అధికారులను నిలదీసిన సర్పంచులు**

**హెపటైటిస్ వ్యాప్తిపై వైద్య శాఖ హెచ్చరిక, జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**

**240 సంఘాలకు శ్రీనిధి రుణాలతో మహిళా సంఘాలకు ఊతం**

**నిలిచిపోయిన క్యాసారం పాఠశాల పనులపై కఠిన చర్యలు**

**అంగన్‌వాడీల్లో ఖాళీ పోస్టులతో సేవలకు ఇబ్బందులు**

**వీధికుక్కల నియంత్రణకు వ్యాక్సినేషన్, కుటుంబ నియంత్రణ చర్యలు**

**క్యాసారం లో రేషన్ పంపిణీపై గ్రామాల్లో అసంతృప్తి**

**రైతులకు యూరియా యాప్‌పై వ్యవసాయ శాఖ అవగాహన**

**పటాన్‌చెరు మండల స్థాయి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం**




**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఆగస్టు 20:** పటాన్‌చెరు మండల స్థాయి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో 3 శాఖల అధికారులు మినహా అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, ఐకేపీ, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించిన అధికారులు ఆయా శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశం స్పెషల్ ఆఫీసర్ ఐనేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా నివారణకు తీసుకుంటున్న చర్యలు, గర్భిణులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ ఇచ్చారు. నందిగామలో డెంగ్యూ వ్యాధి సోకిన విషయాన్ని ఆమె అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నందిగామ, భానూరు, బీడీఎల్ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఆరోగ్య సమస్యలపై తీవ్రంగా చర్చ జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు చర్చలో పాల్గొన్నారు. అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెట్లను నరికివేయడాన్ని ఆయా సర్పంచులు తప్పుబట్టారు. ఎలాంటి సమాచారం, అనుమతులు లేకుండా చెట్లను నరికి విక్రయించారని ఆరోపించారు. దీనిపై ఆరోగ్య శాఖ అధికారులు సమాధానం చెప్పారు. ఇంకా ఆమె హెపటైటిస్ వ్యాధుల గురించి వివరించారు. హెపటైటిస్ వ్యాధులు ూా, దీ, జ, ఐ, జు అనే 5 రకాలుగా ఉంటాయని, కాలేయంలో వాపు కలిగే పరిస్థితిని హెపటైటిస్ అంటారని తెలిపారు. ఇది వైరస్‌లు, కొన్ని మందులు, మద్యం వంటి వివిధ కారణాల వల్ల రావచ్చని చెప్పారు. హెపటైటిస్ ూా కలుషిత ఆహారం, నీటి ద్వారా, హెపటైటిస్ దీ రక్తం లేదా ఇతర శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుందని, దీనికి టీకా అందుబాటులో ఉందని తెలిపారు. హెపటైటిస్ జ ప్రధానంగా కలుషిత రక్తం ద్వారా, హెపటైటిస్ ఐ, జు ప్రత్యేక పరిస్థితుల్లో సంభవిస్తాయని చెప్పారు. దీని లక్షణాలు అలసట, ఆకలి తగ్గడం, వికారం, కడుపులో అసౌకర్యం, జ్వరం, మూత్రం ముదురు రంగులోకి మారడం, కళ్లకు, చర్మానికి పసుపు రంగు రావడం వంటివి ఉండవచ్చని తెలిపారు. కొందరిలో ఎలాంటి లక్షణాలు లేకపోవచ్చని అన్నారు. సెలూన్ షాపుల్లో షేవింగ్, గుండు చేయించుకోవడం, బహిరంగ మల, మూత్ర విసర్జన, వాడిన సూదులను తిరిగి ఉపయోగించడం, డెంటల్ ఆసుపత్రుల్లో పరికరాలు సుబ్రపరిచడంలో జాగ్రత్తలు పాటించకపోవడం వంటి కారణాల వల్ల హెపటైటిస్ వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆమె చెప్పారు. ఇది హెచ్‌ఐవీ లాంటిదేనని, జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాపాయం పొంచి ఉంటుందని అన్నారు. నందిగామ గ్రామంలో నమోదైన 10 డెంగ్యూ కేసులపై సమీక్షిస్తూ.. ఎలాంటి చర్యలు చేపట్టాలో స్పెషల్ ఆఫీసర్ ఐనేశ్, ఎంపీడీఓ యాదగిరి సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులు యూరియా యాప్‌లను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై వ్యవసాయ అధికారి వివరించారు. రైతు భరోసా, రైతు బీమా, ఎరువుల లభ్యత, పంటల సాగు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ.. కొల్లూరు, భానూరు, క్యాసారం గ్రామాల్లో 3 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తర్వాత ఐకేపీ అధికారులు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 240 సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. వారికి శ్రీనిధి కింద పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేశామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు ఇచ్చామని, ఇంకా కొన్ని పాఠశాలలకు ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులకు చదువులు కూడా నేర్పిస్తున్నామని తెలిపారు. ఓపెన్ స్కూల్‌లో ఆగస్టు 31 వరకు అవకాశం ఉందని, ఆసక్తి ఉన్నవారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇక ఐసీడీఎస్ అధికారిణి మాట్లాడుతూ.. మొత్తం 7 అంగన్‌వాడీలు ఉన్నాయని, వాటిలో 3 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. క్యాసారం, నందిగామ గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎంపిడిఓ యాదగిరి తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని అన్నారు. విద్యార్థులకు యూనిఫాంలతో పాటు షూలు, ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. క్యాసారం పాఠశాల భవన నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇక రెవెన్యూ శాఖ అధికారి మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. కొత్త రేషన్ కార్డులు వచ్చిన వారికి వాటిని అందిస్తున్నామని చెప్పారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలు సహకరిస్తే వీధికుక్కలకు వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు కూడ చేస్తామని అన్నారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతుండగా సమావేశంలో గందరగోళం ఏర్పడింది. నందిగామ సర్పంచ్ ఇరిగేషన్ అధికారుల తీరును తప్పుబట్టారు. సర్పంచ్‌కు తెలియకుండా కుంటలను, కుంట కట్టలను ధ్వంసం చేసిన వ్యక్తులకు ఇరిగేషన్ అధికారులు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. నల్లకుంట, ఎర్రకుంట ఆనవాళ్లు లేకుండా చేసి దర్జాగా వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. తాతల కాలం నుంచి బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునే వారమని, ఇప్పుడు ఆ అవకాశం లేకుండా చేశారని నిలదీశారు. గ్రామస్తులకు తాము సమాధానం చెప్పలేకపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక క్యాసారంలో రేషన్ డీలర్ సమయానికి బియ్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆర్టీసీ శాఖపై కూడా నందిగామ, భానూరు, క్యాసారం సర్పంచులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసీ అధికారులు నీరుగారుస్తున్నారని ఆరోపించారు. ఉదయం, సాయంత్రం మెట్రో డీలక్స్ బస్సులను నడుపుతున్నారని, దీని వల్ల విద్యార్థులకు, మహిళలకు బస్సు సౌకర్యం అందడం లేదని అధికారులను నిలదీశారు. ఇంకా ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని సమస్యలు, చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరించారు

## పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే జీవో 97ను రద్దు చేయాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దారమోని గణేష్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యపై ఆధారపడుతున్న వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసేలా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రతి ఏటా అన్ని వర్గాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు సాంకేతిక విద్యలో నైపుణ్యం సాధించేందుకు పాలిటెక్నిక్ కోర్సులను అభ్యసిస్తున్నారని తెలిపారు. డిప్లమా పూర్తి చేసిన విద్యార్థులకు సాంకేతిక రంగంలో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా జీవో 97ను తీసుకురావడం విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన ఆరోపించారు. రాష్ట్ర సాంకేతిక విద్య పరిధిలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యూనివర్సిటీల పరిధిలోకి మార్చే ప్రయత్నాల ద్వారా పాలిటెక్నిక్ కోర్సులను క్రమంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జాప్యం, విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. వాటిని పరిష్కరించకుండా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాలిటెక్నిక్ విద్యను యథావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన ఆలోచనా విధానాన్ని మార్చుకుని జీవో 97ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన అవసరమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దారమోని గణేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కంఠం రవీందర్, విష్ణు, పెరుమాళ్ల కృష్ణ, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

